క్లుప్తంగా

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



జనగామ రూరల్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చల్లా తిరుపతి రెడ్డి, వంగ మల్లా రెడ్డి, తాటికొండ పంచాక్షరి, గంగిశెట్టి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీపీఏఎస్ఎల్..



జనగామ: తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమైక్య లిమిటెడ్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రైతుల నుంచి సేకరిస్తున్న పాల బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకుండా చూడాలని జిల్లా పాల ఉత్పత్తి దారుల అధ్యక్షుడు కాసారం ధర్మారెడ్డి, ఉపాధ్యక్షుడు దామెర్ నాగరాజు వారికి విజ్ఞప్తి చేశారు. మినరల్ మిక్చర్, క్యాల్షియం సబ్సిడీపై అందించాలన్నారు.

ఏడీఎంఎస్..



ఉమ్మడి జిల్లా అగ్రికల్చర్ డిపార్టుమెంట్ మినిస్టీరియల్ స్టాఫ్ నూతన క్యాలెండర్‌ను మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి రామారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు కె.నరేశ్, కె.కృష్ణారెడ్డి, జె.వినోద్‌కుమార్, ఎండీ ఉబేద్, ఎస్.ప్రవీణ్, బి.అచ్యుత్, జి.రవీందర్ పాల్గొన్నారు.

ఉన్నతాధికారులను కలిసిన నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ ఐఎన్‌టీయూసీ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ నాయకులు డివిజన్ కేంద్రంలో ఎన్పీడీసీఎల్ డీఈ వై.రాంబాబు, ఏఏఓ రమేశ్‌ను వారి కార్యాలయాల్లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో అధికారులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్, నాయకులు ఒడ్డెపల్లి యాదగిరి, రాజ్‌కుమార్, ఫయాజ్, వై.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో బొడ్డు సాత్విక ఇటీవల మృతి చెందింది. కాగా, మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ మల్లవరం దివ్య, మున్సిపల్ కౌన్సిలర్ మల్లవరం అరవింద్‌రెడ్డి దంపతులు పరామర్శించి రూ. 5వేల సాయం అందజేశారు. బందెల సుదర్శన్‌రెడ్డి, ఏడబోయిన రవీందర్‌రెడ్డి, బాల్నె రమేష్, నీల మధు, రాంచెంద్రు, మామిడాల నరేశ్ తదితరులు ఉన్నారు.

ప్రతిభ చాటితే రూ.10 వేల పారితోషికం

- కల్నల్ నరేందర్‌రెడ్డి



బచ్చన్నపేట: పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 10 వేల పారితోషికం అందిస్తానని ఆదిరెడ్డి అకాడమీ ట్రస్ట్ చైర్మన్, కల్నల్ డాక్టర్ సి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సెకండరీ పాఠశాలలో ఎంఈఓ ఇర్రి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అలాగే మండలంలోని 10 పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేశారు. హెచ్‌ఎంలు వెంకట్‌రెడ్డి, అరుంధతి, బాలకిషన్‌రావు, మధుకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సుధాకర్, విజయలక్ష్మి, గిరీష్, యాకస్వామి, ట్రస్ట్ బాధ్యులు గొట్టె కనుకయ్య, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిన్నరగా ఎదురుచూపులు

- మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయినా అందని బిల్లులు
- నిరుపయోగంగా టాయిలెట్లు



పిట్టలోనిగూడెంలో నిరుపయోగంగా ఉన్న సామూహిక మరుగుదొడ్లు

లింగాలఘణపురం: అధికారులంతా మారుమూలన ఉన్న పిట్టలోనిగూడెంను ఏడాదిన్నర క్రితం సందర్శించారు. అక్కడ 60 నుంచి 70 ఇళ్లు ఉన్న గూడెంలో 45 నుంచి 50 కుటుంబాలు ఉంటున్నాయి. కొంత మంది ఆయా పండ్ల తోటల సీజన్‌లను బట్టి వస్తూపోతూ ఉంటారు. సమస్యలు విన్న అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. అప్పటి కలెక్టర్ శివలింగయ్య, డీఆర్డీఓ రాంరెడ్డిలు స్థానిక నాయకునితో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు వస్తాయని సుమారు రూ.6 లక్షలతో ఆగమేఘాలపై సామూహిక మరుగుదొడ్డి నిర్మించారు. పనులన్నీ రెండు నెలల్లోనే పూర్తి చేయించారు. పీఆర్ ఏఈ శ్రీనివాస్ బిల్లు కూడా ఎంబీ చేసి రికార్డు చేశారు. తీరా బిల్లులు ఏవీ అని అడిగితే ఆ పైసలు ఇప్పుడు లేవంటూ సమాధానం చెప్పడంతో ఆ పనులు చేసిన కాంట్రాక్టర్ సిద్దులు లబోదిబోమంటూ ఆందోళనలో పడ్డారు. అప్పటి కలెక్టర్, డీఆర్డీఓ అధికారులు ఇద్దరు బదిలీపై వెళ్లడంతో ఇక ఆ బిల్లుల కోసం పట్టించుకొనే నాథుడే కరువయ్యాడు. పనులు పూర్తయినప్పటికి సదరు కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడంతో ఆ మరుగుదొడ్లను ప్రారంభించలేదు. ఏడాదిన్నరగా నిరుపయోగంగానే ఉంటున్నాయి. దీంతో దిక్కుతోచని స్థితిలో పనులు చేయించిన సిద్దులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆశ్రయించగా సీడీఎఫ్ నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సదరు కాంట్రాక్టర్ ఆ బిల్లు కోసం ఎదురు చూస్తున్నాడు.

పైసా రాలే..



రూ.6 లక్షల వరకు ఖర్చు చేసి అప్పటి కలెక్టర్, డీఆర్డీఓ పీడీలు నిర్మించమంటే సామూహిక మరుగుదొడ్డి నిర్మించా. ఏడాదిన్నర అవుతోంది.. పైసా రాలే. ఇటీవలే ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మొరపెట్టుకున్నా. సీడీఎఫ్ నిధులు కేటాయిస్తానన్నారు. ఎదురు చూస్తున్నా.

– సిద్దులు, కాంట్రాక్టర్

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

జనగామ: వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సీఐ దామోదర్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని సీఐ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు సేఫ్టీపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూనీఫాం ధరించి ఆటో నడుపుతున్న డ్రైవర్లకు సీఐ పువ్వులు ఇచ్చి సూచనలు చేశారు.

కామారెడ్డిగూడెంలో..

దేవరుప్పుల: రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు వాహనదారులు దోహదపడాలని ఎస్సై ఊర సృజన్‌కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని కామారెడ్డిగూడెంలో జాతీయ రోడ్డు భద్రతా వాసోత్సవాలను పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏఎస్సై సదానందం, హెడ్‌కానిస్టేబుల్ సదయ్య, కానిస్టేబుల్ సమత, అశోక్, యాకేష్, సింగారపు రమేశ్, ఇంటి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

బచ్చన్నపేట: వాహనదారులు డ్రైవింగ్‌లో జాగ్రత్తలు పాటించాలని ఎస్సై ఎస్‌కే హమీద్ సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు.



జనగామ: ఆటో డ్రైవర్‌కు పువ్వు ఇచ్చి సూచనలు చేస్తున్న సీఐ దామోదర్‌రెడ్డి

హెల్మెట్ ధరించాలి

పాలకుర్తి టౌన్: ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని ఎస్సై దూలం పవన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వాహనదారులకు గులాబీ పూవ్వులు ఇచ్చి హెల్మెట్ ప్రయోజనాలను వివరించారు. హెడ్‌కానిస్టేబుల్ రాజిరెడ్డి, రాజ్‌మార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



పైపులైను నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తరిగొప్పుల: అధికారం ఉన్నా.. లేకున్నా నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని, వచ్చిన నాలుగు నెలల్లోనే తనను నమ్మి గెలిపించిన నియోజకవర్గ ప్రజల కాళ్లు కడిగి నెత్తిన పోసుకున్నా తక్కువే అని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవాదుల గ్రేడ్–2 లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా చేపట్టే పైపులైను నిర్మాణం పనులను ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జనగామ మున్సిపల్ చైర్మన్ జమున, కోఆర్డినేటర్ పెద్ది రాజిరెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, గద్దల నర్సింగరావు, దామెర ప్రభుదాస్, మాజీ జెడ్పీటీసీ పద్మజావెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



జనగామ రూరల్ : లింగాలఘణపురం మండలం క్లొం గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉంటున్న పేదలు విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో ఉంటున్నారని, తక్షణమే కరెంట్ సౌకర్యం కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డు కర్ణాకర్, తూటి దేవదానం, మబ్బు ఉప్పలయ్య ఎండీ అతియా, కాలనీవాసులు పాల్గొన్నారు .

శ్రద్ధగా చదివి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల: విద్యారంగ అభివృద్ధి, నిరుపేద విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని టీజీఆర్ఎస్ జేసీ బాలికల గురుకులంలో స్మైల్ ఫౌండేషన్ సహకారంతో షెల్ కంపెనీ ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన స్టీమ్ ల్యాబ్‌ను, తన నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. డీఈఓ రమేశ్, ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియాభేగం, సీఎంఓ నరసింహరావు, డీఎస్ఓ ఉపేందర్, ఎంఈఓ కేజీయారాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్ పాల్గొన్నారు.



కొడకండ్ల: ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రిజర్వాయర్లను సకాలంలో పూర్తి చేయాలి

పాలకుర్తి టౌన్: పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులనవాలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇరిగేషన్ శాఖ ఈఈ, డీఈలు, ఏఈలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు

దేవరుప్పుల: తెలంగాణ సామాజిక పునర్నిర్మాణం కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీయడమే సీఎం కప్ క్రీడల లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. ఇటీవల నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో శ్రీ సాయిప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కాగా, మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారిని ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ పాండు కృష్ణ, ప్రిన్సిపాల్ స్వప్న, కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు శ్రీరామ్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ధర్మారెడ్డి, పీఈటీ పి.రవికుమార్ పాల్గొన్నారు.

షేక్ బందగీకి నివాళి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విమోచనోద్యమానికి పునాదులు వేసిన షేక్ బందగీకి ముస్లిం సాంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నివాళులర్పించారు. మంగళవారం రాత్రి కామారెడ్డి గూడెంలో షేక్ బందగీ వర్ధంతి పురస్కరించుకుని ఆయన సమాధి వద్ద పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఇనాయిత్ రసూల్, మజీదు ప్రతినిధి రసూల్, మాజీ ఎంపీటీసీ జాకీర్, షబ్బీర్, బందగీ వారసులు మన్సూర్‌ఎలీ పాల్గొన్నారు.

రిజర్వాయర్లు నిర్మించిన ఘనత కాంగ్రెస్‌దే

- డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి



మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

నర్మెట: కాంగ్రెస్ పాలనలోనే రిజర్వాయర్ల నిర్మాణం జరిగిందని.. సాగు, తాగు నీరందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉమ్మడి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా రిజర్వాయర్ల నిర్మాణం తలపెట్టిన సమయంలో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తన సొంత ఖర్చులతో సర్వే చేయించి మండలంలో నాలుగు రిజర్వాయర్ల ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. రాజబోయిన లక్ష్మీనారాయణ, వగలబోయిన యాదగిరి, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి పూజలు



జనగామ: జిల్లా కేంద్రం బాణాపురం అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ ప్రధాన పూజారి కాసోజు రాజేశ్వరాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములతో పాటు పట్టణంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

సివిల్ సప్లయీస్ హమాలీల సమ్మె విరమణ



మాట్లాడుతున్న రాజు

జనగామ రూరల్: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ మేరకు సివిల్ సప్లయీస్ హమాలీ కార్మికులు సమ్మెను తాత్కాలికంగా విరమిస్తునట్లు సీఐటీయూ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు తెలిపారు. మంగళవారం సమ్మెను విరమించి కలెక్టరేట్‌లో సివిల్ సప్లయీస్ శాఖ డీఎంను కలిశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు. పౌర సరఫరా శాఖలో పనిచేస్తున్న సివిల్ సప్లయీస్ నూతన ఎగుమతి దిగుమతి రేట్లకు సంబంధించిన జీఓ విడుదల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఏడు రోజులుగా హమాలీలు నిరవధిక సమ్మెను చేపట్టారని తెలిపారు. సోమయ్య, దాసు, శ్రీశైలం, పర్వతాలు, భాస్కర్ పాల్గొన్నారు.

ఆలేటి ఎల్లవ్వ జాతర పనులు ప్రారంభం



ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

పాలకుర్తి: బమ్మెరలోని ఆలేటి ఎల్లవ్వ ఆలయంలో ఈనెల 13వ తేదీ నుంచి నిర్వహించనున్న జాతర పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మంగళవారం పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో చలువ పందిళ్ల ఏర్పాటు, నీటి సదుపాయం వంటి తదితర పనులు చేపడుతున్నట్లు చెప్పారు. బమ్మెర, అయ్యంగారిపల్లి రోడ్డు మీదుగా జాతరకు భక్తులు వచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలేటి ఎల్లవ్వ విగ్రహం

వ్యాఖ్యలు సరికాదు

- డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

జనగామ: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీని బీజేపీ ఎంపీ రమేశ్ బిధూరి అవమానించేలా మాట్లాడటం సరికాదని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొమ్మూరి మాట్లాడుతూ ప్రియాంకా గాంధీపై బిధూరి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీకి మహిళలంటే గౌరవం లేదన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబంపై ఇలా మాట్లాడడం సహించరానిదన్నారు.

మాంజా విక్రయిస్తున్న షాపులపై దాడులు

జనగామ: పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా మాంజా దారాలు విక్రయిస్తున్న దుకాణాలపై మంగళవారం పోలీసులు దాడులు చేశారు. సీఐ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ మాంజా విక్రయిస్తున్న మూడు దుకాణదారులపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. సీఐ వెంట ఎస్సైలు రాజేశ్, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

అవినీతికి కేరాఫ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



మాట్లాడుతున్న రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: అబద్ధాలు, అవినీతి, నిర్బంధాలు, అక్రమకేసులు, ఎన్‌కౌంటర్లకు కేరాఫ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులు పట్టించుకోలేదని కడియం వ్యాఖ్యలు చేయడం ఆయన దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులనే కడియం ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్‌గౌడ్, కుమార్, చందర్‌రెడ్డి, సురేష్, గణేష్, అశోక్, సోమిరెడ్డి, శంకర్, ప్రసాద్, మల్లేష్, రాజన్ బాబు, శ్రీను, అశోక్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి ఉమరాణి, పెండ్లి కరుణాకర్‌కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా ఉమరాణికి రూ.60 వేలు, కరుణాకర్‌కు 22 వేలు మంజూరైనట్లు తెలిపారు. కడియం యువసేన నాయకులు మండల రాకేష్ ఉన్నారు.

బాధితుడికి..

చిల్పూరు: శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన పల్లపు శ్రీనివాస్ మనుమడు రిత్విక్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పేద కుటుంబం కావడంతో విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రంగు రమేశ్ ఎమ్మెల్యే కడియం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సీఎం సహాయ నిధినుంచి రూ. 50 వేలు మంజూరు చేయించి హనుమకొండలో శ్రీనివాస్‌కు చెక్కును అందజేశారు. సురేష్, మామిడాల లింగారెడ్డి, సంపత్ ఉన్నారు.

చెక్కు అందజేత



పాలకుర్తి: వావిలాల గ్రామానికి చెందిన ఎం.శ్రీనివాస్ అనారోగ్యంతో చికిత్స పొందిన అనంతరం పీఎంపీఏఆర్ ద్వారా రూ.50 వేల చెక్కు మంజూరైంది. కాగా, మంగళవారం మాజీ మంత్రి దయాకర్‌రావు లబ్ధిదారుడికి ఎమ్మెల్యే హరీశ్‌రావు చేతుల మీదుగా హైదరాబాద్‌లో చెక్కును అందజేశారు.

రైతులు ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించాలి

జఫర్‌గఢ్: పంటల సాగుతో పాటు రైతులు ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి పి.కరుణాకర్‌రెడ్డి కోరారు. నాబార్డ్ సహకారంతో స్పందన సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ కరుణాకర్‌రెడ్డి మాట్లాడారు. రైతులు పంటల సాగుతో పాటు పంటలను ప్రాసెసింగ్ చేసి అమ్ముకోవాలన్నారు. అలాగే సీడ్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సీహెచ్ రజిత, బ్యాంకు మేనేజర్ అశోక్, స్పందన సర్వీస్ కార్యదర్శి చొప్పరి సోమయ్య, మేనేజింగ్ డైరెక్టర్ సతీష్, ఏఈఓ శిరీష, సీఈఓ రజిత, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి

బచ్చన్నపేట: ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు గ్రామస్తులు సహకరించాలని ఎంపీడీఓ మల్లికార్జున్ కోరారు. మంగళవారం మండలంలోని బండనాగారంలో చేపట్టిన ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఇంటి వద్దకు వచ్చే పంచాయతీ కార్యదర్శికి సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి భరత్‌కిషోర్, కారోబార్ ఎర్రోజు శ్రీనివాస్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కోమల్ల రైల్వే గేట్ బంద్

రఘునాథపల్లి: మండలంలోని కోమల్ల రైల్వేగేట్ మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 8 నుంచి 9వ తేదీ వరకు రెండు రోజులు గేటు బంద్ చేయనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి త్రివేణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 వరకు గేటు మూసి వేయబడుతుందన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు గుర్తించాలని ఆమె కోరారు.

సంక్షిప్త సమాచారం

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

పాలకుర్తి టౌన్: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులతోపాటు ఐదు విడుతల డీఏలను వెంటనే విడుదల చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిదురాల శ్రీనివాస్, ఎండీ షరీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇన్‌చార్జ్‌ఎంఈఓ పాయం శోభరాణితో కలిసి ఆవిష్కరించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

జఫర్‌గఢ్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఎ.సురేష్, నాయకుడు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో జఫర్‌గఢ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పద్మ చేతుల మీదుగా డీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను మంగళవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు వేణు, బాలప్రతాప్‌రెడ్డి, సదానందం, శ్రీకాంత్, నాగయ్య, రాము, సునీత పాల్గొన్నారు.


ఎన్నిక

కొడకండ్ల: మున్నూరు కాపు సంఘం మండల కార్యవర్గాన్ని మంగళవారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కడారి వెంకన్నపటేల్, ఉపాధ్యక్షులుగా శీలం శ్రీహరి, సుంకరనేని శశి, తోట కర్ణాకర్, ప్రధాన కార్యదర్శులుగా గట్టు వెంకన్న, ముత్యాల వెంకన్నలు, కార్యదర్శులుగా తులసి సోమరాములు, జక్కుల శేఖర్, మల్లు కుమారస్వామిలు, కార్యవర్గ సభ్యులుగా నేతి వెంకన్న, నేతి సమ్మయ్య, ఉల్లి పిచ్చయ్య, గట్టు యాదగిరిలు ఎన్నికయ్యారు.

విజయవంతం చేయండి

లింగాలఘణపురం: ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో చేపట్టనున్న వేయి గొంతులు–లక్ష డప్పుల మహాప్రదర్శనను విజయవంతం చేయాలని దండోరా కళామండలి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నెల్లుట్లలో డప్పుల ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో కళామండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు సంజీవ, జిల్లా అధ్యక్షుడు ప్రతాప్, మండల అధ్యక్షుడు పరశురాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరు కావాలి'



స్టేషన్ ఘన్‌పూర్: మంజీ మంత్రి కేటీఆర్ ఎలాంటి తప్పులు చేయని పక్షంలో ఏసీబీ విచారణకు న్యాయవాదులు లేకుండా హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలిపాక సతీశ్ డిమాండ్ చేశారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల వద్దకు ఒంటరిగా వెళ్లకుండా లాయర్లను తీసుకువెళ్లినప్పుడే కేటీఆర్ బాగోతం రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారని, పైకి మేకపోతూ గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా, జిల్లా నాయకులు మామిడ్ల శ్రీనివాస్. శివునిపల్లి అధ్యక్షుడు నీలా రాములు తదితరులు పాల్గొన్నారు.

డాబాపై నుంచి పడి ఒకరికి గాయాలు

చిల్పూరు: డాబాపై నుంచి పడి వృద్ధుడు గాయపడ్డ సంఘటన మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటతండాలో మంగళవారం చోటుచేసుకుంది. 108 వాహన ఈఎంటీ రాజేంద్రప్రసాద్, పైలట్ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోత్ కిషన్ ఉదయం డాబాపై కూరగాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో అతని కాలు విరగడంతో చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

పాలకుర్తి: మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన గర్వందుల అశోక్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా, మంగళవారం బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను అమ్మ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు యతిపతి శ్రీకాంత్, కార్యదర్శి జీడీ హరీశ్ అందజేశారు. ట్రస్టు ప్రతినిధి ఒర్రె కుమారస్వామి తదితరులు ఉన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

నర్మెట/చిల్పూరు: కాంగ్రెస్ ఎన్నికల హామీలలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు, నర్మెట మండల శాఖ అధ్యక్షుడు రంగు మురళి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు నర్మెట, చిల్పూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి నిరసనతెలిపిన అనంతరం తహసీల్దార్లు కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు, సరస్వతికి వినతి పత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

బెంచీల ఏర్పాటు అభినందనీయం

దేవరుప్పుల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధరావత్ తండా మాజీ సర్పంచ్ గేమానాయక్ మంగళవారం బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం.మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం బెంచీల ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. నాయబ్ తహసీల్దార్ లచ్చునాయక్, సీనియర్ అసిస్టెంట్ కృపాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.